302311

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

వివాహాది శుభకార్యములకు మరియు పట్టుచీరలకు
మేహెర్ క్లాత్ షాప్
విజయవాడ-2

ఆంధ్రపత్రిక

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* బసంత కుసుమాకర రస *
మూత్ర వ్యాధులను వార్ధక్య సంబంధమైన వ్యాధులను నశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19 లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా — 1

Regd: No H: 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 196

విజయవాడ, బుధవారం 20-10-1965 THE ANDHRA PATRIKA MORNING * * 4 పుటలు : 8 పైసలు

జాతీయరక్షణనిధికి ప్రత్యేకంగా ఋణ సేకరణ: ప్రభుత్వం నిర్ణయం

15 ఏండ్ల బంగారపు బాండ్ల కొత్త పథకంకూడా అమలు:ప్రధానిప్రకటన

అత్యవసర పరిస్థితి యింతలో తొలగే అవకాశం లేదని లాల్ బహదూర్ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 19:

దేశాభివృద్ధి అవసరాలకు, రక్షణ అవసరాలను తీర్చడానికి పీలుగా అదనపు వనరులను సమీకరించే ఉద్దేశంతో, 15 సంవత్సరాలగడువుగల బంగారపుబాండ్లపథకాన్ని, రక్షణఋణ సేకరణ పథకాన్ని, జాతీయ రక్షణకు సొమ్మును చెల్లించే పథకాన్ని అమలు జరపడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ప్రకటించారు

జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ప్రధాని శాస్త్రి నేటి రాత్రి భారత జాతిని ఉద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ మనం ఇంకా అత్యవసర పరిస్థితిలోనే వున్నామని, ఈ పరిస్థితి చాలాకాలం పాటు కొనసాగవచ్చునని అన్నారు.

దేశంలో రక్షణ పరిశ్రమలను శీఘ్రగతిని అభివృద్ధి పరచవలసివున్నదని, అలాగే పదార్థాల విషయంలో స్వయం సమృద్ధిని సాధించవలసి వున్నదని ఆయన చెప్పారు.

స్వయంపోషకత్వాన్ని సాధించాలన్న ప్రజల ప్రగాఢ వాంఛను, ఆచరణ రీత్యా విస్పష్ట రూపాన్ని కల్పించాలని ఆయన అన్నారు. పాకిస్తాన్‌తో సంభవించిన పోరాటం ఫలితంగా భారత జాతి సమైక్యం ఎలాంటిదో ప్రపంచానికి తెలిసివచ్చిందని ఆయన పేర్కొన్నారు.

ఆహార రంగంలో మనకు చేయూత నిచ్చిన వారికి మనం కృతజ్ఞులమని, అదే సమయంలో భవిష్యత్తులో ఎప్పుడో కాక, ఈనాడే మన కార్యాలపై మనం నిలబడడానికి సమాయత్తం కావలసి వుందని ఆయన తెలిపారు.

విదేశ వనరుల కొరత పరిస్థితి క్లిష్టంగా వుందని ఆయన అన్నారు.

"గాంధీజీ ఆనాడు ప్రబోధించిన స్వదేశీ ఉద్యమానికి 40 సంవత్సరాల క్రితం ఎంతటి ప్రాముఖ్యం వున్నదో, నేడు కూడా అంత ప్రాముఖ్యం వున్నది. ఆనాటి దృక్పథాన్ని తిరిగి అందిపుచ్చుకొనాలి. అదే ఉత్సాహంతో పని చేయాలి" అని ఆయన చెప్పారు.

కాలాన్ని మనం జాగ్రత్తగా వినియోగించుకొని, దేశాన్ని అభివృద్ధి పరచడానికి, స్వయం సమృద్ధిని సాధించడానికి జాతి అంతా సమైక్యంగా కృషి చేయాలని ఆయన తెలిపారు.

విదేశాలలోని భారతీయులకు ప్రధాని శాస్త్రి ఒక విజ్ఞప్తిని చేస్తూ వారు స్వదేశానికి పంపదలచుకొన్న సొమ్మును అధికార పత్రాల ద్వారానే పంపవలసిందిగా సూచించారు.

జాతీయ రక్షణ ఋణం పేరిట కొత్త ఋణసేకరణ పథకాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన ప్రకటించారు.

ఈ ఋణం రెండు రకాలుగా వుంటుంది, ఒకటి ఋణం సాలుకు 4.75 శాతం పన్నెండు సంవత్సరాల వ్యవధితో వుంటుందని ఆయన వివరించారు.

"జాతీయ రక్షణ బంగారపు బాండు" అనే పేరుతో కొత్త పథకం బంగారపు బాండ్లను జారీ చేయగలమని ఆయన ప్రకటించారు.

బంగారం రూపంలోనే బాండ్లను స్వీకరించడం జరుగుతుందని 15 సంవత్సరాల తర్వాత అదే మొత్తంలో మేలిమి బంగారాన్ని బాండ్ల కొనుగోలు దారులకు యివ్వగలమని ఆయన చెప్పారు.

మామూలు బ్యాంకింగ్ మార్గాల ద్వారా విదేశాలనుంచి సొమ్మును పొందే భారత జాతీయులకు, ఆ సొమ్ము విలువలో నూటికి 60 వంతుల మేరకు దిగుమతి లైసెన్సులను జారీ చేయడానికి సంబంధించిన ఒక పథకాన్ని ప్రవేశ పెట్టాలని కూడా ప్రభుత్వం నిశ్చయించినట్లు ఆయన ప్రకటించారు.

దేశంలో ఉత్పత్తిని అధికం చేయడానికి అవసరమైన యంత్ర పరికరాలను, కొరతగా వున్న ముడి పదార్థాలను దిగుమతి చేసుకొనడానికి ఈ సొమ్మును ఉపయోగించగలమని ఆయన చెప్పారు.

జాతీయ రక్షణ నిధికి లోఖ్యం రూపంలోగాని, బంగారు, వెండిఆభరణాల రూపంలోగాని విరాళాలను యివ్వవలసిందిగాను, చిన్న మొత్తాలలో పెట్టుబడి పెట్టవలసిందిగాను ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

—:o:—

ఆంధ్రలో అదనపుపంట

శ్రీ సుబ్రహ్మణ్యం సూచన: ముఖ్యమంత్రి పరిశీలన

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 19: ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక పంట పండే చోట రెండు పంటలు, రెండు పంటలు పండే చోట మూడు పంటలు పండించే ఏర్పాట్లు చేయవలసిందని కోరుతూ కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఒక లేఖను వ్రాసినట్లు తెలుస్తోంది.

ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను గురించి వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ టి. వి. రెడ్డితో ముఖ్యమంత్రి, ఆహారమంత్రి సమాలోచనలు చేశారు. కృష్ణా డెల్టాలో నవంబరు 15 నాటికల్లా రెండు లక్షల ఎకరాలకు రెండవ పంటకు నీటిని అందించే విషయం కేంద్ర ప్రభుత్వం మైసూరు ప్రభుత్వంతో సంప్రదించి తుంగభద్ర నీటిని అందించే దానిపై ఆధారపడిఉంటుంది.

భారత్‌పై సపాం బాంబుల ప్రయోగం

పాక్ వైమానిక దళ అధికారి అంగీకారం

పెషావర్, అక్టోబర్ 19 : ఇటీవల జరిగిన భారత్—పాకిస్తాన్ పోరులో, భారత స్థావరాలపై సపాం బాంబులను వేసినమాట నిజమేనని, పాకిస్తాన్ వైమానికదళం కమాండర్ ఇన్—చీఫ్ ఎయిర్ మార్షల్ ఎస్. కె. ఆర్. ఖాన్ అంగీకరించారు.

సపాంబాంబులు వినియోగించబడినా, వాటి వినియోగం 'చాలా పరిమితంగా' జరిగిందని ఆయన చెప్పారు. శత్రువులపుండేసాయుధ సైన్యాలమీద, తదితర ముఖ్యలక్ష్యాలమీద ఈ బాంబులు వేయటం జరిగిందని,ఆయన యిక్కడి వైమానిక ప్రధాన కార్యాలయంలో విదేశ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 19 : పదకొండు అమెరికా విమానాలు ఉత్తర వియత్నాంపై మొన్న కూల్చి వేయ బడినవని, ఉత్తర వియత్నాం వార్తా సంస్థ ప్రకటించింది.



అణుబాంబు ఉత్పత్తి చేయరాదనే భారత్ విధానం: శాస్త్రి స్పష్టీకరణ

భారత్‌తో సయోధ్యకు చైనానుంచి సూచనలేవీ లేవని ప్రధాని వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 19 :

అణుబాంబు ఉత్పత్తి చేయరాదన్నదే భారత్ విధానమని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు

ఇది భారత శాశ్వతంగా అవలంబించే విధానమా ? అని విలేఖరులు ప్రశ్నించగా ఈ ప్రశ్న తర్వాత వేయవచ్చునన్నారు శాస్త్రి. ఆయన బొంబాయి నుంచి ఢిల్లీ తిరిగి వెళ్లడానికి ముందు 30 నిమిషాల సేపు పత్రికాగోష్ఠిలో ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

కరాచీలోని భారత దౌత్య కార్యాలయ భవనానికి కలిగిన నష్టానికి పాకిస్తాన్ పరిహారం చెల్లిస్తుందా ? అని ప్రశ్నించగా భారత దౌత్య కార్యాలయానికి కలిగిన నష్టానికి పాకిస్తాన్ పరిహారం చెల్లించ గలదనే తాను ఆశిస్తున్నానని, వారు దానికి సమ్మతించనిచో మనం ఏమి చర్యలు తీసుకోవాలో ఆలోచించ వలసి ఉన్నదని, ఆ చర్యలేమిటో తానిప్పుడు వెల్లడించ జాలనని ప్రధాన మంత్రి చెప్పారు.

భారత్‌తో మామూలు సంబంధాలు నెలకొల్పుకొనేందుకు చైనా నుంచి ఎట్టి సూచనలు రాలేదని ఆయన చెబుతూ, ఇటీవల విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన అనంతరం రాష్ట్రపతి చెప్పిన విషయాలు గమనించే ఉంటారని అన్నారు.

భారత్—చైనాల మధ్యవర్తిత్వానికి రుమేనియా సంసిద్ధత తెలిపినట్లు వచ్చిన వార్తలను రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఖండిస్తూ అలాంటిమధ్యవర్తిత్వ ప్రతిపాదన ఏదీ రాలేదని, సమ్మతించడం జరగలేదని స్పష్టం చేసిన విషయాన్ని శ్రీ శాస్త్రి ప్రస్తావించారు.

భారత్‌లో మిశ్రమ ప్రభుత్వానికి సంబంధించిన ఒక ప్రశ్నకు ప్రధాన మంత్రి సమాధానమిస్తూ, ప్రతిపక్ష నాయకులు కూడా మిశ్రమ ప్రభుత్వ స్థాపనను ఎట్టి సూచన చేయలేదన్నారు.

మనం ప్రతిపక్షాలు, వారి నాయకులు పూర్తి సమర్థనను, సహకారాన్ని అభిలషిస్తామని ఆయన అన్నారు.

ప్రతిపక్షం ప్రభుత్వానికి పూర్తి సహకారాన్ని అందజేసినదని, ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంపై ప్రతి సర్కాలన్నీ పూర్తిగా విశ్వసించడం చాలా సంతోషించ దగ్గ విషయమని ఆయన చెప్పారు.

రక్షణ ప్రతిపాదికపై రూపొందించ

(మిగతా 4 వ పేజీలో)

అణ్వాస్త్ర రక్షణ హామీ లేదు

ఢిల్లీ రాగానే ప్రధాని శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 19— అణ్వాస్త్రాల బారినుంచి రక్షణ విషయంలో భారత్‌కు ఎవరూ ఎలాంటి హామీని యివ్వలేదని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ చెప్పారు.

మహారాష్ట్రలో తన రెండు రోజుల పర్యటనను ముగించుకొని నేడే ఇక్కడకు తిరిగి వచ్చిన శాస్త్రి పాలం విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ, బొంబాయి నగరంలోను, గ్రామీణ ప్రాంతాలలోను తనకు అపూర్వ స్వాగతం లభించినదని అన్నారు.

అణుబాంబును ఉత్పత్తి చేయరాదన్న నిర్ణయానికి భారత ప్రభుత్వం కట్టుబడి వుండడానికి కారణమేమిటని ఒక విలేఖరి ప్రశ్నించారు. భారత్‌కు అణ్వాస్త్రాల బారినుంచి రక్షణ లభించగలదని ఏదైనా హామీ రావడం వల్ల ఆ వైఖరిని అవలంబిస్తున్నారా? అని కూడా ఆయన అడిగారు.

దానికి ప్రధాని జవాబిస్తూ, ఈ విషయంలో ఎలాంటి హామీలు లేవని స్పష్టం చేశారు.

బాంబు నిర్మాణం సమస్యను "పునరాలోచించే" ప్రశ్నలేదని ఆయన తెలియజేశారు.

చైనాతో సంబంధాల సర్దుబాటుకు సుకర్నో తంటాలు

సింగపూర్, అక్టోబర్ 19: ఇండోనేసియా చైనాల మధ్య సంబంధాలను సర్దుబాటు చేసికొనే మార్గాలను గురించి నేడు తమ మంత్రివర్గ సమావేశంలో అధ్యక్షుడు సుకర్నో చర్చించినట్లు జకర్తా రేడియో ప్రకటించింది.

న్యూయార్క్ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్, అక్టోబర్ 19 :	
ప్రారంభం ధర	30.07
నిన్నటి ముగింపు ధర	30.06

తూర్పు పాకిస్తాన్‌లో భయానక పరిస్థితి

ప్రజా ఉద్యమం అణచివేతకు ఆయూబ్ ప్రభుత్వం తీవ్ర చర్యలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 19—తూర్పు పాకిస్తాన్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం హక్కును యివ్వాలన్న విజ్ఞప్తి మండలి ఉద్యమాన్ని అణచి వేయడానికి పాక్ ప్రభుత్వం తగు చర్యలను తీసుకున్నదని, తూర్పు పాకిస్తాన్ అంతటా భయానక పరిస్థితి నెలకొని వున్నదని ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలియవచ్చింది.

తూర్పు పాకిస్తాన్‌లోని అన్ని జిల్లాలలో సైన్యాలను తరలించారు. ఫరీద్‌పూర్ జిల్లాలోని రాజబారి, మదరిపూర్, గోపాల్ గంజిలలో పెద్దపెట్టున అరెస్టులు జరిగాయి. ఖుల్నాలో ఉద్యమాన్ని తీవ్రంగా అణచివేయడం జరిగింది. కాని బారిసాలలో మాత్రం పోలీసులు ప్రదాందోళనను అణచి వేయడంలో విఫలురయ్యారు.

విజ్ఞప్తి మండలిలో వివిధ వర్గాల ప్రజలకు ప్రాతినిధ్యం వున్నట్లు తెలిసింది. అయూబ్ ఖాన్‌ను అంతమొందించడం దీని లక్ష్యమని తూర్పు పాకిస్తాన్ ప్రజలకు స్వయంనిర్ణయాధికారం హక్కు కావాలని ఆ మండలి పేర్కొన్నది. తూర్పు పాకిస్తాన్‌లో జనజీవన్ రక్షణ జరపాలన్న ప్రతిపాదనను అది బలపరుస్తోంది.

స్వాతంత్ర్య ప్రకటనపై రొడీషియా నిర్ణయం

సాల్స్‌బరీ, అక్టోబరు 19: రొడీషియా స్వాతంత్ర్య ప్రకటన విషయంపై ఆరు నెలల్లో [illegible] జరగవలసిన [illegible] సమావేశాన్ని ప్రధాని స్మిత్ రేపటి వాయిదా వేశారు.

4 లక్షల ఎకరాలలో రెండో పంటకు

కృష్ణా డెల్టాకు తుంగభద్ర నీరు

సుబ్రహ్మణ్యంకు సుబ్బారెడ్డి విజ్ఞప్తి: కేంద్రంతో ముఖ్యమంత్రి చర్చ

("ఆంధ్రపత్రిక ప్రతినిధి") హైదరాబాదు, అక్టోబరు 19

"ఆంధ్ర నుంచి అధికాహారోత్పత్తి కావాలని కేంద్ర ప్రభుత్వ ఆహార శాఖామంత్రి కోరినందున తుంగభద్ర నుంచి మామూలుగా ఇచ్చే నీరు ఇస్తే కృష్ణా డెల్టాలో రెండు లక్షల ఎకరాలలో పంట ఇస్తామని ఇవాళ తెలియజేశాను' అని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇవాళ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

ఆంధ్ర నీరు వాడుకొనటానికి మైసూరు అనుమతి కావాలని మైసూరు ప్రభుత్వం ఎట్లా అడుగుతుందో, రెండవ పంటకు తుంగభద్ర నుంచి నీరు తీసికొనడానికి ఆంధ్ర అనుమతి కూడ మైసూరు తీసికోవలసివుంది" అన్నారు.

మైసూరు ముఖ్యమంత్రి ఆ రాష్ట్ర శాసనసభలో చేసిన ప్రసంగాన్ని ఆంధ్ర పత్రికలో ఇవాళ తాము చూశామనీ, వారి ప్రకటన దురదృష్టకరం అనీ శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

బహుశ బావులక్రింద, చెరువుల క్రింద సాగులో కలిపి మూడున్నర లక్షల ఎకరాలు సాగుచేస్తామని వారు అన్నారేమోనని, తుంగభద్ర క్రిందే మూడున్నర లక్షల ఎకరాల సాగుకు అక్కడ భూమిగాని, వసతులుగాని, ఉన్నట్లు తమకు అవగాహన కావడం లేదనీ లేదు ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో ఈ విషయాలన్నీ మాట్లాడగలరని ఆయన అన్నారు

ఎవరు హెచ్చు పంట పండించగలరో దేశశ్రేయస్సు దృష్ట్యా ఏమి చేయాలో కేంద్రానికి తెలిసే ఆంధ్రను అదనంగా పండించమని కోరారని మంత్రి అన్నారు.

మైసూరు ప్రభుత్వం రోజురోజుకు కొత్త పేచీలు లేవదీస్తున్నట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇంతవరకు రెండో పంటకు తుంగభద్ర నుంచి తీసికొన్న నీరు ఆంధ్రకు కేటాయించిన నీటికి రోజుకో ఉన్నది గమనకే నీటికి వేరే రుసుము చెల్లించనవసరం లేదని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వాదిస్తోంది. అదనపు పంట వచ్చిన భూమినుంచి నీటి

(మిగతా 2 వ పేజీలో)



ప్రత్యేకతతో చేయువారు,
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT. (P) 633 TL Greens' Advtg.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసువామ సం.ఆశ్వయుజ బ॥ ఏకాదశి 1965 సం. అక్టోబరు 20 బుధవారం బుధ॥ ఏకాదశి: రా. 2—27; మ ఘ: రా. 10—57; వర్జ్యం: ప. 11—51 మొదలు 1—20 వరకు.

1965 సం. అక్టోబరు 21 గురువారం గురు॥ ద్వాదశి: రా. 12—7; పు బృ: రా.9—19; వర్జ్యం: ఉ. 6—24 మొదలు 7—54 వరకు, తె. 4—4 మొదలు 5—35 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరవరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసువామ సం.ఆశ్వయుజ బ॥ ఏకాదశి
బుధవారం

ఇండొనీసియా - చైనా సంబంధాలు

—:o:—

ఇంతవరకు చైనా తాను ఇరుగు పొరుగు దేశాలతో ఎంతో సయోధ్యతో మెలగుతున్నట్లు, ఆ ఇరుగు పొరుగు రాజ్యాలతో ఎట్లా మెలగాలో భారత దేశానికి తెలియదన్నట్లు ప్రచారం చేస్తూ వచ్చింది పైగా భారత దేశం తన ఇరుగుపొరుగు రాజ్యాలను నానా విధాలుగా బెదరించి బాధిస్తున్నదని కూడా ఒక వాదాన్ని లేవదీసింది. నిజం ఆలోచించిన వారికి ఎవరికైనా ఈ పద్ధతులను చైనా అనుసరిస్తున్నదని తేలుతుంది ఇరుగు పొరుగు రాజ్యాలను బెదరించవలసిన అవసరం భారత దేశానికి యే మాత్రం లేదు. అటువంటి రాజ్యాలతో ఏవో కొన్ని వివాదాలున్నాయంటే అందుకు కారణాలు వేరే ఉన్నాయి అంతే కాని చైనా అనుసరించిన, అనుసరిస్తున్న పద్ధతులను భారత్ ఎప్పుడూ అనుసరించలేదు; అనుసరించదు.

చైనా ఉపయోగించే రాజకీయ పరిభాషలో మైత్రి అంటే మిత్ర ద్రోహం అని అర్థం ఆ మైత్రి యాక్కి విలసనాన్ని ఇండొనీసియా ఇప్పుడు, అనుభవిస్తున్నది గాని భారత దేశం మరో పద్ధతి లో 1962 లోనే అనుభవించింది భారత దేశ చరిత్రలో హిందీ-చీనీభాయీ, భాయీ-యుగం భారత దేశంపై చైనా దండయాత్రగా, ఎడతెగని సరిహద్దుల తాలూకు వివాదంగా పరిగణించింది. భారత దేశంలో కూడా కమ్యూనిస్టులు బలంగా ఉండి ఉన్నట్లయితే, పరిస్థితి ఎట్లా ఉండేదో తెలియదు ఆ కమ్యూనిస్టులకు బలం లేకపోవడం భారత దేశం అదృష్టం అనడం యుక్తమే ఇప్పుడు ఇండొనీసియాలో చైనా 'మైత్రి యాక్కి విపరీత లక్షణం ఇట్టిదని ఇంకొకసారి ఋజువు అయింది ఇండొనీసియాలో దేశాధ్యక్షుడు డా సుకార్నో కమ్యూనిస్టులను చైనాను హత్తుకుని తమ లక్ష్యాలను సాధించగలమనుకొన్నారు అయితే కమ్యూనిస్టులు చైనా మాత్రం ఆ విధంగా భావించలేదు డా సుకార్నోను ఉపయోగించుకొని తమ లక్ష్యాలను సాధించుకుందామనుకున్నారు ఈ రెండు విపరీత లక్ష్యాల సంఘర్షణకు ఇండొనీసియాలో సెప్టెంబర్ 30 ఉద్యమం గా ఇండొనీసియా నాయకులను హతమార్చి అధికారాన్ని కైవసం చేసుకోడానికి చైనా, చైనా పద్ధతి కమ్యూనిస్టుల తిరుగుబాటుగా పరిణమించింది ఈ కుట్రను చైనా ఐదిత్ కమ్యూనిస్టులు నడిపిన పద్ధతి ని జంగా అద్వితీయంగా ఉంది కాని వారు అతి తెలివి తేటలకు పోయినందువల్ల తమ శక్తిని అధికంగా అంచనా వేసుకున్నందువల్ల అది విఫలం అయిపోయింది. ఇందులో వారి పేరును పైకి రాకుండా వారికి ఏమి సంబంధం లేదన్నట్లు నిరూపణ అయ్యే విధంగా ఈ తిరుగుబాటు ఆలోచించబడింది. కాని నిర్వహణ లోపంవల్ల దెబ్బ తిన్నది

ఈ తిరుగుబాటు దెబ్బతిని పోయినందువల్ల చైనా, చైనా పద్ధతి కమ్యూనిస్టుల వారి ఉపాయకుల రూపం బయటపడిపోయింది ఇతర రాజ్యాలను అంకెకు తెచ్చుకోవడానికి చైనా ఎన్నో పన్నాగాల మరొక లక్ష్యం సర్వ ప్రపంచానికి తెలిసి వచ్చింది. చైనా దురాక్రమణ లక్షణం బహిరంగములుగా ఉన్నట్టు. ఇంతవరకు చైనాతో సంబంధం పెట్టుకున్న కొన్ని కొన్ని రాజ్యాల అనుభవంవల్ల విదితం అవుతున్నది (1) భారత దేశం పై మాదిరిగా ప్రత్యక్ష దండయాత్రకు దిగటం (2) వియత్నాంలో మాదిరిగా స్థానికులను రెచ్చగొట్టి అంతర్యుద్ధం తెచ్చిపెట్టడం (3 లావోస్ లోలాగా కమ్యూనిస్టులను కిట్టుకొని వారిచేత పోటీ ప్రభుత్వం నడిపించి పన్నాహంతో వ్యవహరించడం (4) పాకిస్తాన్‌లో వలెనే భారత్ పైకి రెచ్చగొట్టి యుద్ధాన్ని తెచ్చిపెట్టినట్లు ఒక దేశం పైకి ఇంకో దేశాన్ని వెనుక ఉండి ఎడిపించడం (5) ఇండొనీసియాలో లాగా అధికారంపరివర్తన పద్ధతిపై కుట్ర పన్ని అధికారం తన బంటుల కైవసం అయ్యేటట్లు చేద్దామని పన్నాగం పన్నడం ఇప్పటికి చైనాయొక్క దురాక్రమణ లక్షణం ఇన్ని అవతారాలుగా ఉన్నట్లు తేలింది. ఇది అంతా జనరల్ లింపావో ప్రతిపాదించిన విప్లవ సిద్ధాంతంలో భాగమేనని మనం గుర్తించాలి తాను ఏ దేశాన్ని నాశనం చేయదలచుకున్నాడో ఆ దేశంతో సాన్నిహిత్య సహవాసం నెరపుచుకొని ఆ తరువాత ఆ దేశం నెత్తిన చెయ్యి పెట్టడం కూడా చైనా అనుసరించే విప్లవ సిద్ధాంతంలో ఒక భాగమని కూడా ఇటీవల చరిత్రవలను తెలుస్తున్నది.

ఇండొనీసియాకు చైనా చేసిన మిత్ర ద్రోహం ఈ రకం పద్ధతి క్రిందకే వస్తుంది అయితే ఇండొనీసియాలో కొన్ని వర్గాల ప్రజలు అప్రమత్తం కావడం వలన సైన్యంలోని ఒక వర్గం నాయకత్వం విశాల జాతీయ లక్షణం కావడం వలన ఇండొనీసియా ఇప్పటికి బ్రతికిపోయింది

చైనా ఇప్పుడు ఇండొనీసియాకు ప్రవాసం అధిక్షేపణ పత్రం మూలంగా ఈ కుట్ర ఇంతటితో ఆగినట్లు భావిందడానికి వీలు కనిపించడం లేదు ఇండొనీసియా ఒక విధంగా చైనా పన్ని న చీకటిలోంచి బయటపడింది అందువల్ల ఇండొనీసియాలో చాలా రాజ్యాలు కూడా అటువంటి చీకటిని గ్రహించి ముందు జాగ్రత్తపడడానికి అవకాశం ఏర్పడింది.

జమ్మూ-కాశ్మీర్‌లో

భారతీయ చౌకీలపై పాక్ సేనల కాల్పులు

మన రక్షణ దళాలు ఎదురు కాల్పులు సంగించగా ముగ్గురు శత్రు సైనికుల మృతి

న్యూఢిల్లీ, అక్టోబరు 19:

జమ్మూ-కాశ్మీర్ ప్రాంతంలోని కేరాన్, తిత్వాల్, తాంగ్‌ధర్, మెంధార్ రంగాలలోని భారతీయ చౌకీలపై పాకిస్తానీయులు అక్టోబర్ 17 వ తేదీన మోర్టార్లతోను, మరతుపాకులతోను కాల్పులు జరిపారు. ఆత్మ రక్షణకోసం భారతీయ దళాలు ఎదురు కాల్పులు సాగించాయి.

దీని ఫలితంగా పూంఛ్ రంగంలో భారత్ ఫిర్యాదు చేసింది. ముగ్గురు పాక్ సైనికులు మరణించారు. ఒక సైనికుడు గాయపడ్డాడు. పాకిస్తాన్ యుద్ధ విరమణను ఉల్లంఘించినట్లు సమితి పరిశీలకులకు ఫిర్యాదు చేయడం జరిగింది.

సిరూర్‌కోట రంగంలోని సుచేఘర్, రణబీర్‌సింగ్‌పురాల సమీపంలో పాక్ సైనికులు కందకాలను త్రవ్వుతూండగా కన్పించారు. ఈ విషయంపై కూడా సమితి పరిశీలకులకు భారత్ ఫిర్యాదు చేసింది.

లాహౌర్ రంగంలో పాకిస్తానీయులు బుర్కీ, జాల్ ప్రాంతాలలో ఆరుసార్లు యుద్ధ విరమణను ఉల్లంఘించడంతో సమితి పరిశీలకులకు భారత్ ఆరు ఫిర్యాదులను చేసింది.

రక్షణ సామగ్రిని తీసుకొని రావడంద్వారాగాని, కందకాలను త్రవ్వడం, లేదా బంకర్లను నిర్మించడంద్వారాగాని తమ రక్షణవ్యవస్థను పటిష్టం చేసుకోవడానికి పాకిస్తానీయులు లాహౌర్ రంగంలో తీవ్రంగా కృషి చేస్తున్నారనడానికి నిదర్శనాలు లభించాయి.

అక్టోబర్ 17 వ తేదీన భాయినీ ధిల్వాన్ వంతెనకు ఉత్తరంగా గల ప్రాంతంలో సమితి పరిశీలకుని జోక్యం ఫలితంగా పాకిస్తాన్ సైనిక దళం ఒకటి తమ రక్షణ కవచాన్ని నిర్మూలించేసి, తన సేనలను వంతెనకు పశ్చిమంగా ఉపసంహరించుకొన్నది.

పాకిస్తానీయులు ఫజల్కా ప్రాంతంలో భారత్ ఆక్రమణలో గల ప్రదేశంలో నాలుగు వందలగజాలలోనికి తమ గస్తీ సైనికులను పంపడంద్వారా యుద్ధ విరమణను ఉల్లంఘించింది. దీనిపై కూడా సమితి పరిశీలకులకు భారత్ ఫిర్యాదు చేసింది.

రాజస్థాన్ రంగంలో మన సైనికులకు మధ్యతరగతి మరతుపాకులు, తేలికరకం మరతుపాకులు, పిస్టళ్లు, 220 చేతి బాంబులు మందుగుండు అపారంగా దొరికాయి.

ఖేమ్‌కారన్ రంగంలో మామూలు పరిస్థితి

టాంకులతో భీషణ సమరం జరిగిన భ్రాత్రా—ఖేమ్‌కారన్ రంగంలో ప్రజాజీవనం మామూలు స్థితికి వచ్చినదని ఆ ప్రాంతంలో పర్యటించిన పి. టి. ఐ. విలేఖరి తెలియజేస్తున్నారు.

పాకిస్తానీల అగ్నివర్షం ఫలితంగా గ్రామాలను వదలిపోయిన ప్రజలు, శత్రు కవచాన్ని భారత సేనలు విచ్ఛేధంచేసిన వెంటనే, స్వస్థానాలకు తిరిగి రావడం ప్రారంభించారు.

ప్రజలు ఇప్పుడు ఎవరి గ్రామాలలో వారు స్థిరపడిపోయారు. వారు సైనికులకు ఎంతో సహకారాన్ని అందజేస్తున్నారు.

పాటన్ టాంకులకు శ్మశానవాటికగా పేరు పొందిన ఖేమ్‌కారన్ ప్రాంతంలో పొలాలలోను, ఇతర ప్రాంతాలలోను పడిపున్న పాక్‌టాంకులను యిప్పుడు ఖేమ్‌కారన్, భ్రాత్రా రహదారిపైకి తీసుకుని వచ్చారు.

—:o:—

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7. ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30 సా॥ 6; రా॥ 9.]

గురువారం: అక్టోబరు 21

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని, 6.55 సూక్తిముక్తావళి 7.30 పి. సావిత్రి దేవి 7.45 సంగీతలక్ష 8.15 సంకీర్తనం 8.30 విజయవాడవరె 11.45 పాటశాలలకు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 2.00 సుగం సంగీత్ 2.20 సరోద్.

సా. 5.30 స్థానికప్రకటనలు 5.35 విజయవాడవరె 6.05 విజయవాడవరె 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యవసాయక విషయాలు 7.15 దీక్ష, ధరలు 7.30 తురంగం 7.45 రాగం, తానం, పల్లవి 8.45 శ్యామలాదేవి 9.30 కవిగోష్ఠి 10.00 బడేగులాం అలీ ఖాన్ 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -బి

కడప (265.5 మీ)
విశాఖపట్నం (322.6 మీ)

సా. 5.30 నుండి రా. 9.30 వరకు.

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వరె 8.00 ఎ వరె 11.45 ఎ వరె

మ. 12.30 ఎ వరె 1.00 పి. సావిత్రి దేవి 1.30 ఎ వరె 2.10 పి. సావిత్రి దేవి

సా. 5.30 ఎ వరె 7.15 ఎ వరె 8.30 గానసుధ 9.30 ఎ వరె 10.09 వాద్యగోష్ఠి 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 సంగీతశిక్షణ 8.30 హైదరాబాద్ వరె.

మ. 11.45 పాటశాలలకు 12.05 గానసుధ 12.15 వార్తలు—వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 నాదస్వరం 1.30 వాద్యసంగీతం

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 గ్రామలక్ష్మి 5.50 బాలమిత్ర 6.00 పద్యపఠనము 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యవసాయకవిషయాలు 7.15 హైదరాబాద్ వరె 7.30 చతురంగం 7.45 రాగం, తానం, పల్లవి 9.30 కవిగోష్ఠి 10.00 సంగీత రూపకము 10.35 ప్రసార సమాప్తి

మద్రాస్ -ఎ

(416.7 మీ)

ఉ .6.00మంగళగానం 6.05 ఇ. రామచంద్రన్ చెట్టియార్ 6.45 తుదిప్పాదలోగల్ 7.00 వాద్య సంగీతం 7.15 త. వా. 7.30 సంగీతామృతం 8.15 రాగం, తానం, పల్లవి 9.00 ప్రసంగం 9.15 కె. ఆనంద 10.00 సంగీతరూపకం 10.30 వివిధభారతి రిలే 11.55 ప్రాంతీయ సెయిదిగల్.

మ. 12.00 కార్మికుల కార్యక్రమము 12.30 పాటశాలలకు 1.40వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి2.00 త. వా. 2.10 క్లారినెట్ 2.30 వివిధభారతి రిలే 5.15 క్లారినెట్.

సా. 5.30 ఇ. రామచంద్రన్ చెట్టియార్ 6.00 ఆంగ్లంలో వార్తలు 6.15 సెయిది కురిప్పుగల్ 6.20 మధుర గీతం 7.00 చిత్రగానం 7.15 త. వా. 7,30 వ్యవసాయ దారులకు 8.00 సాత్తూర్ ఎ. వి. సుబ్రహ్మణ్యం 9.15 ప్రసంగం 10.35 ప్రాంతీయ సెయిదిగల్ 10.40 చిత్రగానం 11.00 పాశ్చాత్యసంగీతం 12.00 ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

(211.3 మీ)

ఉ. 6.30 మంగళగానం 6.35 ఎ వరె 7.15 సంగీతమంజరి 7.30 ఎ వరె.

మ. 12.30 ఎ వరె 1.00 పాశ్చాత్య సంగీతం 2.00 మధురగీతం 2.10 మహిళా మండలి.

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరె 6.20 స్థానిక ప్రకటనలు 6.40 జి. కమల: వీణ 7.15 వాద్యసంగీతం 7.30 గీతమాలిక 9.30 ఎ వరె 10.35 ప్రసార సమాప్తి.

కేంద్రానికి సుబ్బారెడ్డి విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

తీరువ తమకు యివ్వాలని మైసూరు ప్రభుత్వం కోరుతోంది. ఈ ఏడాది తుంగభద్ర దిగువ కాల్వకు నది నుంచి తీసుకుంటున్న నాలుగు వేల క్యూసెక్కుల నీరు తీసుకోరాదని, అసలు ఆ కాలువ 1800 క్యూసెక్కుల నీటి ప్రవాహానికే రుపొందించబడిందనీ, మరో రెండు వందల క్యూసెక్కులు హరించిపోయేదాని క్రింద లెక్కవేసినా రెండు వేలకు మించి వాడుకోరాదని మైసూరు ప్రభుత్వం తంతివార్తలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పంపిస్తోంది.

క్రిందటేడు కృష్ణా డెల్టాలో చేలు కొంత ఎత్తు పెరిగాక, మైసూరు వారు డబ్బు యిస్తేనే గాని నీరు వదలమని అన్నందున పంట చెడిపోరాదన్న ప్రాతిపదికపైన ప్రణాళికా సంఘం కేంద్రం సూచనపై కృష్ణాడెల్టాలో రెండవ పంటకు తుంగభద్రనుంచి వదలిన 13 శతకోటిఘనపుటడుగుల నీరుకు మాత్రం నీటితీరువలో కొంత భాగం యిస్తామని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది. అంతేగాక, నీరు వదలినందున వారికి విద్యుత్తును గూడ ఉచితంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చింది. తుంగభద్ర బోర్డులో పని చేసే ప్రధాన ఇంజనీరు మైసూరు వారు అయినా, ఆంధ్ర అయినా నిష్పక్షికంగా వ్యవహరించవలసి ఉండగా ఇప్పుడు నాలుగువేల క్యూసెక్కుల నీరు మనం తీసికొనేటప్పుడు రెండువేల క్యూసెక్కులు తీసికోవాలని అడగడం కూడా అన్యాయం కలిగించింది.

తుంగభద్ర నీటిలో మన వంతు మొత్తం 18 పాళ్లలో అయిదు వంతులు. ఎగువ కాల్వ ఇంకా పూర్తికాలేదు. మొదటి పంటకే కృష్ణా డెల్టాలో నీరు చివరి భూములకు అందడం లేదని ప్రభుత్వానికి తంతి వార్తలు వస్తున్నాయి. తుంగభద్ర దిగువ కాల్వక్రింద ఎడమకాల్వక్రింద ఆయకట్టంత పొలం సాగుగా లేదు. కృష్ణా డెల్టాకు మామూలుప్రకారం నీరువదలక పోతే ఉత్పత్తి దెబ్బతిని దేశానికి నష్టం వస్తుంది.

ఆంధ్ర ప్రభుత్వం తుంగభద్ర రిజర్వాయర్‌నుంచి వాడుకున్న నీటికి డబ్బు ఇవ్వాలని మైసూరు అంటే, ఇప్పుడు తాము సాగుచేసుకొనేందుకు వాడుకొనే నీటికి మాత్రం బోర్డుకు డబు కట్టవలసిన అవసరం లేదా అని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రశ్నిస్తూ ఇప్పుడు దేశానికి కావలసింది పెచ్చువంట అనీ అది ఎవరు ఎక్కడ చేయాలన్నది కేంద్రమే నిర్ణయించగలదనీ ఆయన అన్నారు.

ఎ సి ముఖ్యమంత్రి చర్చలు

తుంగభద్ర నీటిని కృష్ణా డెల్టా రెండవ పంటకు ఇచ్చే విషయంలో మైసూరు ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను గూర్చి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నీటి పారుదల శాఖామంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డితో సంప్రదించి సమాలోచన చేశారు.

కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాన్ని అధికంగా పంట పండించాలని కోరిందనీ, దానిమీదట తుంగభద్ర నీటిసరఫరా విషయంలో కేంద్రప్రభుత్వం మైసూరు ప్రభుత్వంతో సంప్రదించి ఏర్పాటు చేయవలసి ఉంటుందని తాము చెప్పివున్నామనీ, ఎక్కడ పంట సత్వరంగా, సమృద్ధిగా రాగలదో కేంద్రప్రభుత్వంవారు తెలుసుకుని తగిన ఏర్పాట్లు చేయగలరని తాము ఆశిస్తున్నామనీ ముఖ్యమంత్రి తెలియజేశారు.

దేశరక్షణలో పదేళ్లలో స్వయంసమృద్ధి

ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 18:

రక్షణలో దేశం ఏ దేశాలపై స్వయం పోషక త్వాన్ని సాధించవలసి ఉన్నదని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడి నొక్కి చెప్పారు.

ఈ లక్ష్యాన్ని సాధించడంకోసం ఎలాంటి త్యాగాలైనా సిద్ధంకావాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తిచేశారు.

లక్ష్యకుపైగా ప్రజలు హాజరైన బహిరంగ సభలో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ దేశ సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకోవాలన్న నూతన కృతనిశ్చయం ప్రజలలో విశేషంగా వ్యక్తం అవుతున్నదని, ఇది హర్షనీయమని అన్నారు.

దేశంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చిందనీ, ప్రజలలో దృఢ విశ్వాసం ఏర్పడిందనీ ఆయన అన్నారు.

మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వినాయకరావుపాటిల్ జాతీయ రక్షణనిధికి రు. 4 లక్షలను ప్రధానికి సమర్పించారు.

ఎవరెస్ట్ కింబాచే ప్రభుత్వం ఏర్పాటు

లియోపోల్డ్‌విల్, అక్టోబర్ 18: కాంగో కొత్త ప్రధానమంత్రి శ్రీ ఎం. ఎవరెస్ట్ కింబా సమర్పించిన కొత్త మంత్రివర్గం బాబితాను అధ్యక్షుడు జోసెఫ్ కసవుబా నేడు ఆమోదించారు.

కింబా ఆ తర్వాత రేడియోలో మాట్లాడుతూ తన ప్రభుత్వం నేడే ప్రమాణస్వీకారం చేయగలదన్నారు.

సిరల్‌ధరులూ ప్రభుత్వంలో ప్రణాళికా శాఖమంత్రిగా ఉన్న క్లియో ఫాస్ విటాట్ కొత్త ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా ఉంటారు.

మోంబే ప్రభుత్వంలోని అయిదుగురు సభ్యులుకూడా కొత్త ప్రభుత్వంలో ఉన్నారు.

పాక్ అంచనాల తారుమారు

హైదరాబాద్, అక్టోబర్ 18: భారతదేశపు ప్రధానమంత్రి, రక్షణ మంత్రి పదవులను ధరించేవారు కాబట్టి, భారత్ పోరాడలేదని పాకిస్తాన్ భావించివచ్చా?

ఇదే నిజమైతే పాకిస్తాన్, మనలను గురించి తప్పుగా అంచనావేసిందని ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి నేడిక్కడ పేర్కొన్నారు.

జిల్లా పౌరరక్షణ మండలి సమావేశంలో శ్రీ శాస్త్రి మాట్లాడుతూ ఇలా అన్నారు: "నేను 'వార్డెన్'ను కాను. నేను, రక్షణమంత్రికూడ ధోతినే ధరిస్తాము. ఈ కారణంచేత మనం పోరాడలేమని పాకిస్తాన్ అభిప్రాయపడింది. అయితే లాహౌర్ పరిక్షు పురోగమించాలని మనం నిర్ణయించుకొనడంతో పాపం ఈ అభిప్రాయం తారుమారు అయింది".

నాగార్జునసాగర్, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ

కేంద్రంతో చర్చలకు ముఖ్యమంత్రి ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 19: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అక్టోబరు 21 వ తేదీ ఉదయం ఢిల్లీ వెడుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు సత్వరం పూర్తిచేయడానికి హెచ్చుమొత్తం కేంద్రం చేయవలసిన విషయం, శ్రీశైలంప్రాజెక్టు, ఆంధ్రదేశంలో పశ్చాభివృద్ధి పథకాలను గూర్చి, విశాఖపట్టణంలో ఉక్కుకర్మాగార స్థాపన చేయవలసిన అవసరంగూర్చి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడుతారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వచ్చేఏడు రు. 19 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరింది. మొదట అనుకున్న ప్రకారం నాలుగవ ప్రణాళికాంతానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి కావలసి ఉంది. కాని మూడేళ్లలోనే కేంద్ర ప్రభుత్వం దీనిని పూర్తిచెయ్యమంటోంది. ప్రాజెక్టు రెండవదశలో 44 అడుగుల ఎత్తు తలుపులు ఈ నాగార్జునసాగర్ డామ్‌పై ఏర్పాటు చేయవలసి ఉన్నది. అయితే అప్పుడు కృష్ణానీరు కేటాయించిన ప్రకారం ఆ తలుపుల ఏర్పాటు కేంద్రం దృష్టిలో ఉంచుకోలేదు. ఇప్పుడు కేంద్రప్రభుత్వం దేశంలో ఎక్కువపంట కావాలని అడుగుతోంది. అందువల్ల ప్రథమదశలో ఈ తలుపుల ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం అంగీకరిస్తే, మరో ఆరు లక్షల ఎకరాలలో అదనపుపంట ఇవ్వవచ్చునని రాష్ట్రప్రభుత్వం భావిస్తోందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇంతవరకూ ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి వ్రాయలేదు. త్వరలోనే వ్రాయవచ్చు.

546 అడుగుల ఎత్తుగల డామ్ కట్టాక, 44 అడుగుల ఎత్తుగుండే ఈ తలుపులు అమర్చవలసి ఉంటుంది. వీటికి విదేశీ ద్రవ్యం అవసరంకాదు. కేంద్రప్రభుత్వం రు. 2 కోట్ల 80 లక్షలు కేటాయింపుచేస్తే సీతానగరం ప్రభుత్వ కర్మాగారంలోనే 1968 జూన్‌కు తలుపులు తయారుచేయవచ్చు. పై కార్యక్రమం ప్రకారం ఆ తలుపులు కనుక అమరిస్తే, 1968 జూన్‌లో 11 లక్షల ఎకరాలలో మొదటిపంట, 11 లక్షల ఎకరాలలో నాగార్జునసాగర్, కృష్ణా డెల్టాలు కలిపి రెండవ పంట పండించవచ్చు.

ఇప్పటి ఏర్పాట్ల ప్రకారం నాగార్జునసాగర్‌క్రింద వచ్చేజూన్‌కు 5 లక్షల 75 వేల ఎకరాలలో మొదటిపంట పండించాలి. రెండు లక్షల ఎకరాలలో కృష్ణాడెల్టాలో రెండవ పంట పండించాలి. 1967 కు 8 లక్షల 40 వేల ఎకరాలలో మొదటిపంట నాగార్జునసాగర్‌క్రింద, నాగార్జునసాగర్, కృష్ణా డెల్టాలతోకలిపి 6 లక్షల ఎకరాలలో రెండవ పంట పండించదలిచారు. 1969 నాటికి 20 లక్షల 50 వేల ఎకరాలలో మొదటి పంట, నాలుగులక్షల ఎకరాలలో రెండవ పంట వస్తుంది.

నాగార్జునసాగర్‌డామ్‌లో సిల్‌వే ప్రక్కన అమర్చవలసిన తలుపులు జర్మనీనుంచి రావలసి ఉన్నాయి. వాటికి రు. 11 లక్షల విలువగల విదేశీద్రవ్యం కేటాయించటం జరిగింది.

భారత్ - పాకిస్థాన్ మధ్య అనిశ్చిత పరిస్థితి

మండలికి ఉథాంట్ నివేదిక

సమితి, అక్టోబర్ 19: భారత్— పాకిస్తాన్ పోరాటంలో యుద్ధవిరమణ ఒప్పందం తర్వాత పరిస్థితి అనిశ్చయంగా ఉన్నట్లు పరిగణించాలని భద్రతామండలి అధ్యక్షుడు తెలియజేశారు. ఈ నెల 7 వ తేదీన తాను నివేదిక సమర్పించినప్పటినుంచి ఇప్పటికీ పరిస్థితి మెరుగుపడక పోగా దిగజారిందని ఉథాంట్ వివరించారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు: అక్టోబరు 20 బుధవారం— తిథి మంచిది. నక్షత్రం మంచిది కాదు. 21 గురువారం— మంచిది కాదు.

ప్రయాణాలకు: అక్టోబరు 20 బుధవారం— తిథి మంచిది. నక్షత్రం సామాన్యం. (చరయోగం మంచిది కాదు.) 21 గురువారం తిథి మంచిది కాదు. నక్షత్రం మంచిది కాదు. (గదాయోగం మంచిది కాదు.) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను).

20 10 1965 బుధవారం

శక సం 1887 ఆశ్వయుజ మాసం 28

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా కొంతవరకు లాభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి పరిగణనలోనికి వస్తుంది. అశ్వినీ నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు.

వృషభం

మీకు అంతగా సంబంధించని వ్యవహారాల్లో మీరు చిక్కుకొనడంవల్ల కొన్ని కార్యక్రమాలను వాయిదా వేయవలసి వస్తుంది. నూతన వ్యవహారాలు బాగానే ఉంటాయి. బంధుమిత్రులను కల్పుకొంటారు. రోహిణి నక్షత్ర జాతకులుజాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

కొంచెం శ్రమకలిగినా అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. మీరు యిదివరకు చేసిన వాగ్దానాలవల్ల ఆర్థికంగా ఒత్తిడి రావచ్చును. స్థిరాస్తి వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలినవారి కంటే అనుకూలంగా ఉంటుంది.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. మీకంటే పెద్దవారు కూడా కొన్ని వ్యవహారాల్లో మీ సహకారాన్ని కోరవలసినఅవసరం యేర్పడుతుంది.కుటుంబంతోషం లభిస్తుంది. ఆశ్లేషా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

సింహం

వృత్తి వ్యాపారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు తొలగిపోతాయి. వృత్తిలో నూతనావకాశాలు కోసం చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. మఘా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించటం చాలా అవసరం.

కన్య

వృత్తి వ్యాపారాల్లో ఆకస్మికంగా వ్యయప్రయాసలకు గురికావలసి వస్తుంది. ప్రయాణాల్లో మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో అకారణంగా విరోధిప్రాయాలు రావచ్చును. హస్తానక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించటం చాలా అవసరం.

తుల

వ్యాపారంలో మీ ఆలోచనలు మీకే కాకుండా మీ మిత్రులకు కూడా లాభదాయకంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా ప్రోత్సాహకరంగా ఉంటాయి. వివాహ కాలక్షేపాల్లో పాల్గొంటారు. స్వాతి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

వృశ్చికం

వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో మీకు కొంతమంది మిత్రుల సహకారం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాంఘిక కార్యక్రమాల్లో ప్రముఖ పాత్రను నిర్వహించగలరు. దైవకార్యాలు నెరవేరుతాయి. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

ధనుస్సు

నిన్నటికంటే యీ దినం బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీకు యిదివరకు అంచనా కలిగించిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి.. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. మూలా నక్షత్ర జాతకులకుమాత్రం అంత బాగా ఉండదు.

మకరం

మీరు యేమి చేసినా తప్పు పట్టే ఉద్దేశంతో కొంతమంది వ్యక్తులు వ్యవహరించడంవలన వృత్తి వ్యాపారాల్లో మీ మంచితనం యేమీ రాణించకపోవచ్చును. నూతన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. శ్రవణ నక

భారత ప్రభుత్వము

ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ

మచిలీపట్నమునందు స్టీయరింగ్ అండ్ ఫార్వార్డింగ్, హాండ్లింగ్ అండ్ ట్రాన్సుపోర్టు కంట్రాక్టర్లను నియమించుటకై రీజనల్ డైరెక్టర్ (ఫుడ్) దక్షిణ ప్రాంతము, 123, మౌంట్‌రోడ్, మద్రాస్—6 వారిచే, 1—11—65తేది సా. 4 గం.వరకుసీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఎస్టిమేటుమొత్తం 2లక్షలకుపై బడియుండును. టెండరుఫారము సెట్టు ఒకటికి ఖరీదు రు. 15/— ఇతర వివరములకు 20—10—65 తేదిగల ఇండియన్ ట్రేడ్‌జర్నల్ చూడగోరడమైనది.

DA-27(166)/65

ప్రయివేటు రంగానికి పెట్టుబడుల్లో వాటా

వాణిజ్య మండలి సమూహ్య అధ్యక్షుడు కిర్లోస్కర్ విజ్ఞప్తి

బెంగుళూరు అక్టోబరు 19: భారత ప్రభుత్వం ప్రయివేటు రంగాన్ని వేరుచేసి మూడుకూడదని, దేశరక్షణావశ్యకతల మేరకు ఉత్పత్తిలో తోడ్పడే సాధనంగా దానిని భావించాలని, భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సమూహ్య అధ్యక్షులు శ్రీ ఎస్ ఎల్ కిర్లోస్కర్ నేడు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రా, మద్రాసు, మైసూర్, కేరళ రాష్ట్రాల విభాగాల సమావేశాలకి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ కిర్లోస్కర్ దేశం దేశరక్షణ పరికరాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధివంతం కావాలని విజ్ఞప్తి చేశారు. ఐతే ఒక సిద్ధాంతం పెట్టుకునో లేదా, రహస్యంగా రక్షణ వస్తు తయారీని ఉంచాలనో భావిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రయివేటు రంగాన్ని యీ రంగంలో వినియోగించుకోటంలేదు అని ఆయన పేర్కొన్నారు.

ఆయన యిలా అన్నారు: "ఆదర్శాలకు యిది అడ్డురాదు. రహస్యంగా ఉంచాలనుకుంటే పరిశ్రమలలో ఒక రంగానికి ఒక పరికరం యొక్క కొన్ని విడి భాగాలు, మరో పరిశ్రమకు మరో విడిభాగాన్ని తయారు చేయడం అవుగించవచ్చును."

ప్రభుత్వం ఒక "సమూనా"లను రూపొందించే కేంద్రం నెలకొల్పాలని ఆయన సూచించారు. దానివల్ల దేశీయమైన ప్రతిభ రాణిస్తుంది. దేశీయ వస్తువుల వాడకం పెరుగుతుంది.

యుద్ధ వస్తు పరికరాల ఉత్పత్తికి మనకు సమ పెంపొందించే యత్నంలో ప్రభుత్వం పన్నుల విధానాన్ని క్రమబద్ధం చేసి, పరిశ్రమణం తమలు చేయాలని చెప్పుకోదగ్గంత రాబడి లేని పన్నులను సడలి స్థిరంగా నిలకడయిన ఉన్న పన్నులను క్రమబద్ధం చేయాలని శ్రీ కిర్లోస్కర్ అన్నారు.

పరిశ్రమలలోను వ్యాపార రంగంలోను స్వయం పాలనను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ సమావేశాన్ని ఉద్ఘాటించి గవర్నర్ వి. వి. గిరి కూడా ప్రసంగించారు.

భారత్ పైబరిని అర్థం చేసుకోండి

అగ్రరాజ్యాలకు ప్రధాని శాస్త్రి విజ్ఞప్తి

అహమదాబాద్, అక్టోబర్ 18: కాశ్మీర్ విషయంలో భారతీయుల అభిప్రాయాలను అవగాహన చేసుకోవాలని, భారత్ ఎట్టి పరిస్థితులలోను కూడా తన భూభాగంలో అంగుళం కూడా వదులుకోబోదని గుర్తించాలని ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా, రష్యాలకు ప్రధాని శాస్త్రి నేడు విజ్ఞప్తి చేశారు.

"భారతీయ ముస్లింలు అందరితోపాటు సమానహక్కులు కలిగివున్న భారత పౌరులు. కాశ్మీర్‌లో అధికసంఖ్యాకులు ముస్లింలన్న కారణంగా కాశ్మీర్ పాకిస్తాన్‌కు వప్పగించాలని ముస్లింలు ఎవరూ చెప్పరని నాకు రూఢిగా తెలుసు" అన్నారాయన.

పొరుగు దేశాలతో వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, వారితో సౌహార్ద్ర, మైత్రీసంబంధాలు పెంపొందించుకోవాలనే భారత్ ఎల్లప్పుడూ కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

సింహళంలోని భారత పౌరుల సమస్యను సమరసంగా సింహళ ప్రభుత్వంలో భారత్ పరిష్కరించుకున్న విషయాన్ని ఆయన ఉదాహరణగా చెప్పారు. బర్మా, నేపాల్‌లతో భారత్‌కు సత్సంబంధాలు కలవన్నారు.

పాకిస్తాన్ భారత్‌నుంచి మైత్రీపూర్వకమైన ప్రతిపాదనలన్నింటిని త్రోసిపుచ్చిందని, భారత్‌పై దాడికి పూనుకొన్నదని ఆయన చెప్పారు.

జాన్సన్ ఆరోగ్యం

